# పాడుతా తీయగా చల్లగా..

**చిత్రం: మూగమనసులు (1964)**

**పాడినవారు: ఘంటసాల**

**గీత రచయిత: ఆచార్య ఆత్రేయ**

**సంగీతం: K V మహదేవన్**

---

**పల్లవి:**

పాడుతా తీయగా చల్లగా..

పాడుతా తీయగా చల్లగా..

పసిపాపలా నిదరపో తల్లిగా.. బంగారు తల్లిగా..

పాడుతా తీయగా చల్లగా!!

**చరణం 1:**

కునుకు పడితె మనసు కాస్త కుదుట పడతది..

కుదుటపడ్డ మనసు తీపి కలలు కంటది..

కునుకు పడితె మనసు కాస్త కుదుట పడతది..

కుదుటపడ్డ మనసు తీపి కలలు కంటది!!

కలలే మనకు మిగిలిపోవు కలిమి చివరకు..

కలలే మనకు మిగిలిపోవు కలిమి చివరకు..

ఆ కలిమి కూడ దోచుకునే దొరలు ఎందుకు??

పాడుతా తీయగా చల్లగా..
పసిపాపలా నిదరపో తల్లిగా.. బంగారు తల్లిగా..
పాడుతా తీయగా చల్లగా!!

**చరణం 2:**

గుండె మంటలారిపే చన్నీళ్ళు కన్నీళ్ళు, ఉండమన్న ఉండవమ్మ చాన్నాళ్ళు..
గుండె మంటలారిపే చన్నీళ్ళు కన్నీళ్ళు, ఉండమన్న ఉండవమ్మ చాన్నాళ్ళు!!

పోయినోళ్ళు అందరూ మంచోళ్ళు..
పోయినోళ్ళు అందరూ మంచోళ్ళు..
ఉన్నోళ్ళు పోయినోళ్ళ తీపి గురుతులు!!

పాడుతా తీయగా చల్లగా..
పసిపాపలా నిదరపో తల్లిగా.. బంగారు తల్లిగా..
పాడుతా తీయగా చల్లగా!!

**చరణం 3:**

మనిషి పోతే మాత్రమేమి మనసు ఉంటది..
మనసు తోటి మనసెపుడో కలసిపోతది!!

మనిషి పోతే మాత్రమేమి మనసు ఉంటది..
మనసు తోటి మనసెపుడో కలసిపోతది!!

చావు పుటక లేనిదమ్మ నేస్తమన్నది..
చావు పుటక లేనిదమ్మ నేస్తమన్నది..
జనమ జనమకది మరీ గట్టి పడతది!!

**పాడుతా తీయగా చల్లగా..**

**పసిపాపలా నిదరపో తల్లిగా.. బంగారు తల్లిగా..**

**పాడుతా తీయగా చల్లగా!!**